ఎడిటర్ : రత్నం నాగరాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్, శుక్రవారం 2 డిసెంబర్ 2025సంపుటి 100 సంచిక :9 పేజీలు 8వెల/5 రూ
Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna



# నీళ్లలో అన్యాయం
# నిధుల దోపిడీ

- డీపీఆర్‌ను దాచిన బీఆర్ఎస్ సర్కార్
- ప్రాజెక్టు పూర్తి చేయాలంటే 80వేల కోట్లకు పైగా వ్యయం
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఖర్చు 27వేల కోట్లే..
- అయినా ఒక్క ఎకరాకు నీరివ్వలే..
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్, **జనవరి 1 తరంగాలు::** : పాలమూరు-రంగారెడ్డి ప్రాజె క్టుకు పాతరేసిందే బీఆర్ఎస్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. సాగు నీటి విషయంలో తెలంగాణకు కేసీఆర్, హరీశ్‌రావు చేసిన అన్యాయానికి వారిని ఉరి తీసినా తప్పులేదని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ.. మనుగడ కష్టం అవుతున్నదని గుర్తించిన కేసీఆర్ బయటకు వచ్చారని, మళ్లీ జల వివాదం రేపితేనే పార్టీకి భవిష్యత్ ఉంటుందని భావించే ఆరోపణలు చేస్తున్నారని స్పష్టం చేశారు. పంపులు, లిఫ్టులు అనే కాన్సెప్ట్‌తోనే తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజె క్ట మార్చారని ఆరోపించారుపాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును జూరాల నుంచి శ్రీశైలానికి ఎప్పుడైతే మార్చారో అప్పుడు ఏపీ అవకాశం దొరికిందని తెలిపారు. కేసీఆర్ ప్రాజెక్టు తల వదిలేసి తోక దగ్గరకు వెళ్లారని.. జూరాలను వదిలి శ్రీశైలానికి మార్చారని ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సభలో మాట్లాడాలని.. దీనిమీద విచారణకు ఆర్డర్ ఇవ్వాలని.. ఎవరి ప్రయోజనాల కోసం జూరాల తరలిపోయింది..? ఎవరి ఇంటి కి వేల కోట్లు పోయాయి..? ఈ కమీషన్లు ఎవరికి చేరాయి..? దీని వల్ల తెలంగాణకు జరిగిన నష్టం ఏంటి..? అని ప్రశ్నించారజూరాలను అదే స్థలంలో నిర్మిస్తే చంద్రబాబు, జగన్ రాష్ట్రానికి వచ్చి నీరు తీసుకెళ్లే పరిస్థితి ఉండేదా అని ప్రశ్నించారు. ఇందులో నీటి అన్యాయం జరిగిందని.. నిధుల దోపిడీ జరిగిందని అన్నారు. ఇదే అడుగుదామని కేసీఆర్‌ను రమ్మంటే అసెంబ్లీకి రమ్మంటే జంకుతున్నారని అన్నారు. అందుకే తొండి వాదన, మొండి వాదన బలంగా వినిపిస్తున్నారని అన్నారు.అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... ఇటీవల మాజీ సీఎం కేసీఆర్, మాజీ సాగునీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతున్న అంశాలన్నీ సత్య దూరమైనవి. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో 90 శాతం పనులు పూర్తి చేశామని వ్యాఖ్యలు చేయడంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుకు

వివరాలు 2లో..




# కృత్రిమ మేధ దేశ ఆర్థిక భవిష్యత్తును నిర్ణయిస్తుం

**రాష్ట్రపతి ద్రౌప ముర్ము రాష్ట్రపతి భవన్‌లో 'ఏఐ ఫర్ బిగినర్స్' కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతిస్కిల్ ది నేషన్ చాలెంజ్ ప్రారంభంఒడిశాలో ఐజీఎన్ఓయూ ప్రాంతీయ, నైపుణ్య కేంద్రాల వర్చువల్ ప్రారంభం**

న్యూఢిల్లీ, **జనవరి 1 తరంగాలు::** రాబోయే దశాబ్దంలో కృత్రిమ మేధ (ఏఐ) దేశ స్థూల దేశీయోత్పత్తి, ఉపాధి అవకాశాలు, సమగ్ర ఉత్పాదకతలో కీలక పాత్ర పోషించనుందని రాష్ట్రపతి ద్రౌప ముర్ము స్పష్టం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'ఏఐ ఫర్ బిగినర్స్' మాడ్యూల్‌లో పాల్గొని, 'స్కిల్ ది నేషన్' చాలెంజ్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, కృత్రిమ మేధ వంటి ఆధునిక సాంకేతికత దేశ అభివృద్ధికి కొత్త అవకాశాలను తెరుస్తోందని తెలిపారు. రాబోయే కాలంలో ఏఐ దేశ ఆర్థిక వ్యవస్థకు ఇంజిన్‌లా మారుతుందని, కొత్త నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే సాంకేతిక పురోగతి మానవ విలువలతో కలిసినప్పుడే సమాజానికి నిజమైన మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అదే కార్యక్రమంలో భాగంగా, ఒడిశాలోని రైరంగ్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ఇంరా గాంధీ జాతీయ ఓపెన్ విశ్వవిద్యాలయం ప్రాంతీయ కేంద్రం, నైపుణ్య కేంద్రాన్ని రాష్ట్రపతి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కేంద్రాలు విద్యార్థులు, యువతకు నైపుణ్యాభివృద్ధిలో కీలకంగా మారనున్నాయని ఆమె తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన రాష్ట్రపతి, సాంకేతికత, జ్ఞానం, నైపుణ్యాలను కేవలం వ్యక్తిగత లాభాల కోసం కాకుండా సమాజ సేవకు వినియోగించాలని పిలుపునిచ్చారు. సమాజ సమస్యలకు పరిష్కారాలు కనుగొనడంలో, ఇతరులను శక్తివంతం

వివరాలు 2లో..

# మళ్లీ వచ్చేది కేసీఆరే



**కాంగ్రెస్ పాలన తిరోగమనమే**
**రాష్ట్రవ్యాప్తంగా యూరియా కోసం రైతుల అవస్థలు**
**కేసీఆర్‌ను సీఎంగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యం**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్, **జనవరి 1 తరంగాలు::** మళ్లీ వచ్చేది కేసీఆరేనని, కాంగ్రెస్ పాలన తిరోగమనంలో సాగు తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. గెలుపులు, ఓటములు శాశ్వతంకావని, అవి తాత్కా లిక మని, అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తగులుతాయని, కానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా స్థానం మాత్రం శాశ్వతమని గురువారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందఠరేగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు, భారతదేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ భావోద్వేగభరితమైన ప్రసంగం చేశారు. క్యాలెండ ర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని విమర్శించారు. రెండేళ్లుగా రాష్ట్రం అభివ ృద్ధి వైపు కాదు, తిరో గమ నం వైపు ప్రయాణిస్తున్నదని అన్నారురాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితు లు, కేసీఆర్ సీఎంగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. నేడు పండుగ చేసుకుంటున్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని, చలికాలంలో కూడా గంటల తరబడి, దినాల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్

వివరాలు 2లో..

## ఆపరేషన్ సిందూర్‌లో డీఆర్‌డీవో నిర్ణయాత్మక పాత్ర: రాజ్‌నాథ్



దిల్లీ: రక్షణ పరిశోధన, అభివ ృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) తయారుచేసిన ఆయుధ వ్యవస్థలు ఆపరేషన్ సిందూర్‌లో నిర?యాత్మక పాత్ర పోషించాయని.. దేశ రక్షణ పట్ల సంస్థ నిబద్ధతకు, సాంకేతిక సత్తాకు అవి నిదర్శనంగా నిలిచాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. రానున్న దశాబ్దంలో కీలక సంస్థలకు సుదర్శన చక్ర పేరిట గగనతల రక్షణ ఛత్రాన్ని ఏర్పాటుచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరుడు స్వాతంత్ర్య దినోత్సవం సందఠరేగా ఎర్రకోట నుంచి ప్రకటించారు. సుదర్శన చక్ర స ృష్టిలో డీఆర్‌డీవో కీలక పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్ తెలిపారు.



## ఈ ఏడాది 12 వందేభారత్ స్లీపర్ రైళ్లు

**తొలి సర్వీసు కోల్‌కతా-గువాహటి మధ్య**

దిల్లీ **జనవరి 1 తరంగాలు::**సుదూర ప్రయాణాలు చేసే ప్రయాణికులకు వందేభారత్ స్లీపర్ రైళ్లు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. దీనిపై రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష?వ్ గురువారం ప్రకటన చేశారు. తొలి రైలు కోల్‌కతా-గువాహటిల మధ్య అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ రైలు ఈ నెల 18 లేదా 19న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమవుతుందన్నారు. పశ్చిమబెంగాల్-అస్సాం మధ్య నడిచే ఈ రైల్లోని టికెట్ ధరలు.. విమాన టికెట్ల కంటే తక్కువే ఉంటాయన్నారు. ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య విమాన ప్రయాణానికి రూ.6 వేలు నుంచి రూ.8 వేలు ఖర్చవుతోందని వైష?వ్ తెలిపారు. వందేభారత్ స్లీపర్‌లో థర్డ్ ఏసీలో టికెట్ ధర (ఆహారంతో కలిపి) సుమారు రూ.2,300, సెకెండ్ ఏసీలో సుమారు రూ.3 వేలు, ఏసీ ప్రథమ శ్రేణిలో సుమారు రూ.3,600

వివరాలు 2లో..

# లొసుగులమయంగా బెంగాల్ ఎస్ఐఆర్

- ఆందోళనలో మతువాలు
- స్థానిక ఎన్నికల అధికారుల ప్రమేయం లేకుండానే తొలగింపులు
- బాధితుల్లో హిందూ శరణార్థులే అధికం
- : సిపిఎం నేత కాంతి గంగూలీ



కోల్‌కతా **జనవరి 1 తరంగాలు::**పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో తీవ్రమైన అవకతవకలు, లోపాలు, లొసుగులు, అసమానతలు నెలకొన్నాయి. మతువాలు %--% పూర్వపు తూర్పు బెంగాల్ నుండి వచ్చిన వలసదారులను మినహాయించడం అటువంటి అవకతవకల్లో ఒకటి. ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని వార్తలు వస్తున్నాయి. ఎస్ఐఆర్ ప్రక్రియను, సజావుగా, ఎలాంటి అవకతవకలు లేకుండా జరిపేందుకు మరింత సమయం కేటాయించాలని సిపిఎం సీనియర్ నేత కాంతి గంగూలీ డిమాండ్ చేశారు. టిఎంసి ఎంపీల ప్రతినిధి బ ృందం బుధవారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను కలిసి ఒక మెమొరాండం

వివరాలు 2లో..

# స్విస్ బార్‌లో భారీ పేలుడు

**బాణసంచా పేల్చడంతోనే ప్రమాదమని అనుమానాలు-ప్రమాద సమయంలో వందలాది మంది ఉన్నట్లు నివేదికలు**



బెర్న్, **జనవరి 1 తరంగాలు::** స్విట్జర్లాండ్‌లో నూతన సంవత్సర వేడుకలు విషా దాంతమయ్యాయి. సియెర్రో క్రాన్స్ మోంటానాలోని స్కై రిసార్ట్‌లోని ఓ బార్లో బుధవారం అర్ధరాత్రి దాటాక భారీ పేలుడు సంభవించి 40మంది మ ృతిచెందగా 100 మందికి పైగా గాయపడినట్లు తెలుస్తోంది. అయితే మ ృతుల సంఖ్యను అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. న్యూఇయర్ వేడుకల కో సం భారీ సంఖ్యలో గుమిగూడిన సమయంలోనే ఘటన జరిగినట్లు నిర్ధారణ అయ్యిందిపోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. అర్ధరాత్రి 1.30గం. సమయంలో లె కాన్‌స్టెలేషన్ బార్‌లో భారీ శబ్దంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంట లను అదుపు చేశారు. హెలికాప్టర్ల ద్వారా క్షతగాత్రులను

వివరాలు 2లో..

# నీళ్లలో అన్యాయం నిధుల దోపిడీ

మొదటి పేజీ తరువాయి

సంబంధించి ఒక్క పైసా ఖర్చు చేయలేదని, తట్టెడు మట్టి తీయలేదని, పూర్తిగా విస్మరించిందని చేసిన ఆరోపణలు పూర్తిగా అబద్ధమని పేర్కొన్నారు.ప్రాజెక్టు అంచనా రూ. 35 వేల కోట్ల అని జూన్ 2015లో నాటి ప్రభుత్వం జీవో ఇచ్చిందని, వారి హయాంలో రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసిందని, ప్రస్తుతం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసేం దుకు రూ. 85 వేల కోట్లు దాటుతుందని వెల్లడించారు. ఈ క్రమంలో రూ. 85 వేల కోట్ల పనులకు కేవలం రూ. 27 వేల కోట్ల పనులు పూర్తి చేసి 90 శాతం పనులు పూర్తి చేశామని చెప్పడం ఎంత సత్య దూరమైన విషయమో యావత్తు తెలంగాణ ప్రజానీకం గమనించాలన్నారు. ఆనాడు రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసి కూడా ఒక్క ఎకరాకు కూ డా నీళ్లు ఇవ్వలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టుపై రూ. 7 వేల కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. గురువారం ప్రజాభవన్‌లో సాగునీటి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తప్పులకు పాల్పడిన వారు.. ఉద్దేశ పూర్వకంగా రాష్ట్రానికి న ష్టం కలిగించిన వారు.. నేడు ఆ సమస్యలను పరిష్కరించి.. రైతాంగానికి న్యాయం చేయాలని ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని విమర్శించడమే కాకుండా.. ప్రభుత్వం ఉద్దేశాలను, ఆలోచనలను తప్పుబడుతున్నారని విమర్శించారు. ఒక స్ట్రాటజీ ప్రకారం ముం దుకెళ్తూ.. మన హక్కులను సాధించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారుదీనికి కేసీఆర్, హరీశ్‌రావు, వివిధ బీఆర్ఎస్ నేత లు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని అన్నా రు. కృషా? నదిలో నికర జలా లు ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీలు, కరా?టకకు 734 టీఎంసీలు, మహారాష్ట్రకు 585 టీ ఎంసీల కేటాయించారని, ఉమ్మడి ఏపీ లో సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తీసిన లెక్కలు ఏపీలోని ప్రాజెక్టులకు 512 టీఎంసీ లు, తెలంగాణ ప్రాజెక్టులకు 299 టీఎంసీలు అని లెక్క తీశారని తెలిపారు. 66 శాతం ఏ పీకి, 34 శాతం తెలంగాణకు అన్నట్లుగా లెక్కలేశారు. 763 టీఎంసీల కోసం వాదిస్తున్నాం..అంతర్జాతీయ జల విధానంలో పరీవాహక ప్రాంతం ఎంత ఉంటుందో అంత వాటాను తెలంగాణ ఇవ్వాలని.. రాష్ట్ర పరీవాహక ప్రాంతం 71 శాతం అని.. దాని ప్రకా రం 555 టీఎంసీల నీరు వస్తుందని బ్రిజేష్ ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నట్లు తెలిపారు. 811 టీఎంసీల్లో 555 టీఎంసీలు కేటాయించాలని కోరుతున్నామన్నారు. బ్రిజేష్ ట్రిబ్యునల్ 811 టీఎంసీలు కాకుండా అదనంగా నీరు ఉన్నదని లభ్యత ఉన్నదని.. 1,005 టీఎంసీలు పూర్తిస్థాయిలో ఉంటుందని ఆర్డర్ ఇచ్చారని తెలిపారు. దాని మీద సుప్రీంకోర్టు స్టే ఇచ్చిందని తెలిపారు. ఒకవేళ కృషా? నదిలో 1,005 టీఎంసీల లభ్యత ఉం టే.. 763 టీఎంసీలు తెలంగాణకు ఇవ్వాల ని.. 287 టీఎంసీలు ఏపీకి ఇవ్వాలని రెండో వాదనగా వినిపించినట్లు తెలిపారు. నోరు తెరిస్తే అబద్ధాలే..వరుస ఎన్నికల్లోనే ఓడిపోతూ వచ్చిన బీఆర్ఎస్ పార్టీ.. మనుగడ కష్టం అవుతున్నదని గుర్తించిన కేసీఆర్ బయటకు వచ్చారని తెలిపారు. దాంతో మళ్లీ జల వివాదం రేపితేనే పార్టీకి భవిష్యత్ ఉంటుందని భావించి నట్లు ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవం త్ ఏపీ సీఎం చంద్రబాబుకు సహకరిస్తున్నారని ప్రజల్లో అపోహ కల్పిస్తేనే తన పార్టీని బతికించుకునేందుకు ఓ అబద్ధాల సంఘా న్ని ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. వా రు నోరు తెరిస్తే అబద్ధమే.. కేసీఆ ర్, హరీశ్‌రావు చెప్పేది ఏదైనా అబద్ధమేనని అన్నారు. పంపులు, లిఫ్టుల కాన్సెప్ట్‌తోనే..గోదావరి బేసిన్లో నాడు తుమ్మిడిహెట్టి నుంచి చేవెళ్ల వరకు నీరు ఇచ్చేందుకు అంచనాలు వేసి 38,500 కోట్లతో మొదలుపెట్టిన ప్రాజెక్టును రీ డిజైనింగ్ పేరు మీద తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు తరలించారని సీఎం అన్నారు. దాంతో రూ.1,50,000 కోట్లకు అంచనాలు పెంచారని అన్నారు. ఇం దులో ప్రధానంగా పంపులు, లిఫ్టులు అనే కాన్సెప్ట్‌తోనే ముందుకు వెళ్లారని తెలిపారు. ఎన్ని పంపులు, ఎన్ని లిఫ్టులు పెంచితే కేసీఆర్ ఇంట్లో అంత కనకవర్షం కురుస్తుందనే ఈ నిర?యం తీసుకున్నారని తెలిపారుఇదే ఫార్ములాను జూరాల విషయంలో పాటించారని ఆరోపించారు. ఉమ్మడి ఏపీలో మం జూరైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జూరాల నుంచి శ్రీశైలానికి తరలించారని ఆరోపించారు. మూడు స్టేజీల్లో ఉన్న పంపులు ఐదు స్టేజీలకు మారిందన్నారు. 22 పంపులు కాస్త 37 పంపులుగా మారిందని తెలిపారు. రూ.32,200 కోట్లతో పూర్తికావాల్సిన జూరాల సోర్స్ పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు.. నేడు రూ.84,000 కోట్లు ఖర్చు చేస్తే కూడా పూర్తవుతుందన్న న మ్మకం లేదన్నారు. కేసీఆర్ లెక్కల్లోనే రూ .55వేల కోట్లకు పెరిగిందని తెలిపారుతల దగ్గర వదిలేసి తోక దగ్గర.జూరాల నుంచి శ్రీశైలానికి ఎప్పుడైతే మార్చారో అప్పుడు ఏపీ అవకాశం దొరికిందని తెలిపారు. తల వదిలేసి తోక దగ్గరకు వెళ్లారని.. జూరాలను వదిలి శ్రీశైలానికి మార్చారని ఆరోపించారు. శ్రీశైలం ద్వారా 13.5 టీఎంసీలు ఏపీ ఒక్క రోజుకు తరలిస్తున్నదని.. ఒక నదిని నదినే మలుపుకుని పోయారని అన్నారు. తెలంగాణలోని ప్రాజెక్టులు పూర్తిచేస్తే 2.5 టీఎంసీలు కూడా లేవని అన్నారు. ఇప్పుడు రాష్ట్రం వాడుకున్న లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుందన్నారు. ప్రస్తుతం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి మనం వాడుతున్నది కేవలం 0.25 టీఎంసీలు మాత్రమే అని తెలిపారు.దొంగ తనం చేద్దామన్నా మన దగ్గర శక్తి లేదని తెలిపారు. కంబైన్డ్ స్టేట్ ప్రాజెక్టు కావడంతో ఏపీ జలవివాదం సృష్టించి కేసు వేశారని.. సోర్సు మారింది.. అంచనా మారింది కాబట్టి ఇది కొత్త ప్రాజెక్టు అని.. ఉమ్మడి ఏపీలో మంజూరైన ప్రాజెక్టు కాదని కేసు వేసినట్లు వెల్ల డించారు. దానిని కట్టడానికి వీల్లేదని.. వెం టనే ఆపాలని కేసులో పేర్కొన్నారు. దాంతో తెలంగాణకు కేంద్రం నోటీసులు ఇచ్చిందని.. శ్రీశైలం బ్యాక్ వాటర్లో పాలమూరు-రంగారెడ్డి ఎలా కడుతున్నారు? అని ప్రశ్నించింద న్నారు.నాడు అపెక్స్ కౌన్సిల్ మీటింగుకు కేసీఆర్, చంద్రబాబు హాజరై 512/299 వాడుకుంటామని పంచాయితీ సెటిల్ చేసుకున్నారని కేఆర్ఎంబీ అంటున్నదని చెప్పా రు. అప్పుడే 555 టీఎంసీలు తెలంగాణ ఇవ్వాలని వాదన వినిపించాల్సి ఉండేదని.. బేసిన్ లోపలే నీటిని వాడాలని.. అవతలకు తరలించడానికి వీలులేదని వాదన చేయాల్సి ఉండేదని చెప్పారు. క ృషా? జలాల్లో నేడు ఏపీ పూర్తి ఆధిపత్యం సాధించడానికి కేసీఆర్ 2014 నుంచి 2023 వరకు తీసుకున్న నిర?యాలే కారణమన్నారు.పరువు పోతుందనే.మైనర్ ఇరిగేషన్ నుంచి 45 టీఎంసీలు, గోదావరి నుంచి మరో 45 టీఎంసీలు మొత్తంగా 90 టీఎంసీలు వాడుకుంటామ ని, తదుపరి మరోసారి కేసీఆర్ వాదన తీసుకొచ్చినట్లు రేవంత్ తెలిపారు. అయితే.. దీనికి సీడబ్ల్యూసీ గత 30 ఏండ్ల లెక్కలు అడిగిందని చెప్పారు. మైనర్ ఇరిగేషన్లో 30 ఏండ్లలో ఏయే చెరువు నుంచి ఎంత నీళ్లు మిగిల్చారో లెక్క చెప్పాలని కోరినట్లు తెలిపారు. అలాగే.. మిగితా 45 టీఎంసీలను మాత్రం ట్రిబ్యునల్ తీర్పుతో ముడిపెట్టినట్లు వెల్లడించారఈ మేరకు లెక్కలు కోరుతూ సీడబ్ల్యూసీ రాష్ట్రానికి లేఖ రాసినట్లు తెలిపారు. దీంతో ఏపీ ఈ దొంగ లెక్కల డేటాను తీసుకెళ్లి సీడబ్ల్యూసీ ముందు పెట్టినట్లు చెప్పారు. చెరువులు, కుంటలు పాత వినియోగానికి తగ్గలేదని, మిషన్ కాకతీయలో భాగంగా మరమ్మతులు చేయడంతో గతం లో కంటే నీటి వినియోగం రెండింతలు పెరిగిందని ఏపీ ఫిర్యాదు చేసిందన్నారు. ఈ 45 టీఎంసీలకు అనుమతి ఇవ్వడానికి వీలులేదని ఏపీ ఆరోపిస్తున్నదని తెలిపారు. తాము వచ్చాక డ్రింకింగ్ వాటర్ కింద పెట్టి మూసుకుంటే పరువు పోతుందని.. 90 టీఎంసీలకు క్లస్టర్ కింద అనుమతి ఇవ్వాలని కోరినట్లు సీఎం తెలిపారుచెరువుల లెక్క కట్టాలంటే మరో 30 ఏండ్లు పడుతుందని.. అలా కుదరదని.. ముందుగా సాగునీటి ప్రాజెక్టు నిర్మి ంచుకునేందుకు 45 టీఎంసీలకు అనుమతి ఇవ్వండని మంత్రి ఉత్తమ్ లేఖ రాసి నట్లు చెప్పారు. మిగితా 45 టీఎంసీలు ట్రిబ్యున ల్ ముందు సాధించుకుంటామని తెలిపినట్లు వెల్లడించారు. 45 టీఎంసీలకు ముందుగా అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. అను మ తులు వస్తే నేషనల్ ప్రాజెక్టు కిందకు తీసుకొచ్చి 60 శాతం కేంద్రం ఇస్తే.. 40 శా తం రాష్ట్రం ఖర్చు చేసేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్‌కు జలసమాధి తప్పదనే..దాని ద్వారా పాలమూరు-రంగారెడ్డిని పూర్తిచేసేందుకు కంటిన్యూగా ఢిల్లీకి వెళ్తున్నామని చెప్పారు. ఒకవేళ కేంద్రం ఇవ్వకున్నా అనుమతులు ఉన్న ప్రాజెక్టులకు బ్యాంకులు తక్కువ వడ్డీ రేటుతో లోన్స్ వస్తాయని తెలిపారు. ఏదో ఒక రకంగా ఈ ప్రాజెక్టును పూర్తిచేయాలని నిబద్ధతతో తాము ముందుకెళ్తున్నామని చెప్పారు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం దొరికితే.. ఈ ప్రాజెక్టు పూర్తయితే కేసీఆర్కు శాశ్వతంగా జలసమాధి, రాజకీయ సమాధి జరుగుతుందని ఈ రోజు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారుకేసీఆర్ సభకు వస్తే తారీఖులతో సహా ఆయన సంతకం పెట్టిన ప్రతీ లేఖను, ఒప్పందాలను, పెంచిన అంచనాలను బయటపెడుతామని భయపడి రావ డం లేదన్నారు. అంతేకాకుండా.. ప్రాజెక్టును జూరాల నుంచి శ్రీశైలానికి మార్చేందుకు కేబినెట్ అనుమతి సైతం లేదని.. తుమ్మిడిహెట్టి నుంచి కాళేశ్వరంకు తరలింపులోనూ కేబినెట్ పర్మిషన్ లేదని సీఎం చెప్పారు. ప్రాజెక్టు పేరు మారింది.. ఊరు మారింది.. అంచనాలు మారిందని ఆరోపించారు. జూరాలను తరలించడం ద్వారా లోతైన అవినీతి పునాదులు ఉన్నాయన్నారు. సభలో ఎండగడుదాం..తాను ఎప్పుడైతే అధికారులతో ఇంటర్నల్ మీటింగ్ ఏర్పాటు చేశానో అప్పటి నుంచి హరీశ్రావు తన డైరెక్షన్ మార్చుకున్నారని సీఎం రేవంత్ అన్నారు. పాలమూరు రంగారెడ్డి మీద పూర్తిస్థాయిలో విచారణ చేపడుదామని అధికారులకు డైరెక్షన్ ఇచ్చినట్లు తెలిపారు. దాంతో హరీశ్రావు దీనిని వదిలేసి బనకచర్ల, నల్లమలసాగర్ మీద మాట్లాడుతున్నారని అన్నారు. నాలుగు రోజుల క్రితం తాను అధికారులతో మాట్లాడి విచారణకు ఆదేశిద్దామని చెప్పినట్లు తెలిపారు. ఇది ఎప్పుడైతే తాను చెప్పానో.. అప్పుడే హరీశ్రావు పసిగట్టారని అన్నారుదాంతో ఇప్పుడు కృషా? నది మీద చర్చ వదిలేశారని.. బకనచర్లకు అనుమతి ఇస్తూ చంద్రబాబుకు తాకట్టు పెట్టారని ఇప్పుడు అంటున్నారని అన్నారు. రాష్ట్ర నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న పెద్ద ఎవరైనా రాష్ట్ర హక్కులను తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తారా అని ప్రశ్నించారు. ఆయన అలానే చేసి అనుభవించి ఇంటికి చేరుకున్నారని అన్నారు. ఇప్పుడు మన మీద దుమ్మెత్తిపోయడానికి ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. మహాభారతంలో ఉన్నట్లు ఇందులో ఎన్నో ఘట్టాలు ఉన్నాయని.. ప్రజాప్రతినిధులంతా అర్థం చేసుకోవాలన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి కంటే వీళ్లే దుర్మార్గులు..గతంలో కిరణ్‌కుమారెడ్డి తయారు చేసిన పేపర్ మీద కేసీఆర్, హరీశ్ సంతకం పెట్టి వచ్చారని.. ఆయన కంటే వీళ్లు ఎక్కువ దుర్మార్గులని రేవంత్ అన్నారు. ‘నేను సూటిగా కేసీఆర్‌కు ఆహ్వానం పలుకుతున్న. శాసనసభలో చర్చ చేద్దాం. నేను ఓపెన్ మైండ్‌తో ఉన్న. మా నిర?యాల్లో ఏమైనా లోపాలు ఉన్నా.. మాకు సూచనలు చేయం డి. మాజీ సీఎంగా మీ అనుభవాన్ని మాకు ఇవ్వండి. సభలో చర్చించేందుకు నామోషీగా ఉంటే.. మీరు ఏం సూచిస్తారో ఓ లేఖ రాయండి. ఏదైనా ఒక కార్యాచరణ చెప్పం డి. ఎలా ముందుకెళ్దాం’ అని కోరారа299 టీఎంసీలకు సంతకం పెట్టిందే కేసీఆర్..రాష్ట్రం ఏర్పాటయ్యాక కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశాల్లో కేసీఆర్, హరీష్‌రావు పాల్గొన్నారని.. 34/66 శాతంగా తాము పంచుకుంటామని ఒప్పందం చేసుకున్నారని వెల్లడించారు. మొదట ఒక ఏడాది అని ఒప్పందం చేసుకున్నారని.. ఆ తరువాత రెండో సంవత్సరం పోయి మూడో ఏడాది కూడా పొడిగించుకున్నారని తెలిపారు. ఇక 2020లో కేసీఆర్ ఓపిక లేక.. మల్ల మల్ల వచ్చేదే లేదని.. బ్రిజేష్ ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకూ.. నీటి కేటాయింపులు జరిపే వరకూ ఒకటేసారి పంచుకుంటామని సంతకం చేసి వచ్చారన్నారు512/299 కిందనే వాడుకుంటామని.. ఊకే తమను పిలవద్దని చెప్పి వచ్చారని తెలిపారు. శాశ్వతంగా తెలంగాణకు 34 శాతం కోసం సంతకం చేసి వచ్చి ఏపీకి పర్మినెంటుగా హక్కు ఇచ్చారని ఆరోపించారు. కృషా? నీటి పంపకాల కోసం బ్రిజేష్ ట్రిబ్యునల్ 2004లో వేశారని.. ఇప్పటికి 21 ఏళ్లు అయిందని అన్నారు. అయినా.. ఆ నీటి మీద జడ్జిమెంట్ రాలేదని.. ఇంకా ఎప్పుడు వస్తుందో కూడా తెలియదని అన్నారు. అలాంటిది ఆ జడ్జిమెంట్ వచ్చే వరకూ 299 టీఎంసీలు వాడుకుంటామని చెప్పి వచ్చారని వివరించారు. దోపిడీ బయటకు వస్తుందని డీపీఆర్ తయారు చేయలేదు.పాలమూరు- -రంగారెడ్డిని శ్రీశైలంకు తరలిచడం వల్లే నేడు ఈ ప్రాజెక్టుపై పంచా యితీ వచ్చిందని సీఎం రేవంత్ అన్నారు. 2022 వరకు ఆ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ కూడా తయారుచేయలేదని అన్నా రు. డీపీఆర్ తయారు చేస్తే అది పబ్లిక్ డాక్యుమెంట్ అవుతుందని.. దాని వల్ల అంచనా లను పెంచుకునే వీలు ఉండదని ఇలా చేశారని ఆరోపించారు. రూ.20 వేల కోట్లు కాం ట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చే వరకూ డీపీఆర్ రెడీ కాలేదన్నారు. 2019లో పబ్లిక్ హియరింగ్కు పిలిచి చేయలేదని.. 2020లో మళ్లీ పిలిచి చేయలేదని అన్నారుఈ లోపల ఓ ప్రబుద్ధుడు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్లో కేసు వేశారని.. పాలమూరు-రంగారెడ్డికి ఎలాంటి పర్యావరణ అనుమతులు లేవని అందులో తెలిపినట్లు చెప్పారు. పర్యావరణ అనుమతులు లేకుండా ప్రాజెక్టు నిర్మించడానికి వీలు లేదని వీడియోలతో సహా కేసులు వేశారని తెలిపారు. దాంతో ఎన్జీటీ వెంటనే పాలమూరు రంగారెడ్డిని వెంటనే షట్ డౌన్ చేయాలని ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. దాంతో వెంటనే కేసీఆర్ వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లారని చెప్పారుఇది డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు అని.. 7.15 టీఎంసీల తాగునీటి కోసం ప్రాజెక్టును నిర్మిస్తున్నామని అఫిడవిట్ వేశారని తెలిపారు. తాగునీటి కోసం అయితే పనులు చేసుకోవచ్చని 2023లో సుప్రీంకోర్టులో ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. ఇందులోనూ ఒక లాజిక్ ఉన్నదని.. పంపులు, లిఫ్టులకు కాంట్రాక్టర్లకు పే మెంట్ ఇచ్చేందుకు తాగునీటి ప్రాజెక్టు కింద చూపించి వారికి పూర్తిస్థాయిలో పేమెంట్లు ఇచ్చారని ఆరోపించారు. కమీషన్ల కోసం వారికి రూ.27వేల కోట్లు బిల్లులు మాత్రం ఆపలేదని ఆరోపించారుమరణశాసనం రాసిందే.. బీఆర్ఎస్ : మంత్రి ఉత్తమ్‌నదీ జలాల అంశంపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు అర్థరహిత నదీ జలాశయాలలో తెలంగా ణకు మరణశాసనం రాసిందే.. బీఆర్ఎస్ ప్రభుత్వమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో నాటి సీఎం వై.ఎస్ జగన్‌మోహ న్‌రెడ్డితో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అలయ్ -బలయ్ చేసుకుని తెలం గాణ రాష్ట్ర నీటి ప్రయోజనాలను ఆం ధ్రప్రదేశ్‌కు తాకట్టు పెట్టారని దుయ్యబట్టారురాయలసీమ ఎత్తిపోతల పథకం కోసమే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నీటి సామర్థ్యాన్ని ఒక్క టీఎంసీకి కుదించారని మండిపడ్డారు. బుధవారం సాయంత్రం ప్రజాభవన్‌లో జరిగిన పవర్ పాయింట్ ప్రజెం టేషన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ఆధారలతో సహా వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారఈ సందరరేగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... కృషా? జలాశయాల్లో 763 టీఎంసీల నీటిని తెలంగా ణకు కేటాయించాల్సిందేనని పేర్కొన్నారు. కృషా?జలాల వివాదాల ట్రిబ్యునల్‌లో స్వయంగా తాను పాల్గొని రాష్ట్రం తమకే దక్కుతుందని ధీమా వ్యక్తం చేశారుపాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జూరాల వద్ద నీటి లభ్యత ఉన్నప్పుడు శ్రీశైలంకు మార్చాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని నిలదీశారు. నదీ జలాల అంశంపై బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు అర్థర హితమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొట్టి పారేశారు.

# మళ్లీ వచ్చేది కేసీఆరే

మొదటి పేజీ తరువాయి

పాలనలో మళ్లీ వచ్చిందని విమర్శించారఈ సందరరేగా తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, కేంద్రంతోనూ, స మైక్యవాదులతోనూ 14 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని కేటీఆర్ స్మరిం చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్ల పాటు కేసీఆర్ గారి పాలన లో జరిగిన అభివ ృద్ధి, సంక్షేమం చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని, ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని స్పష్టం చేశారుకేసీఆర్‌ను సీఎంగా చూడటమే లక్ష్యం..గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కేటీఆర్ కొనియాడారు. జెండాను చేత బట్టి నడిపించే నాయకుల కంటే, ఆ జెండా ను భూమిలో నిటారుగా పాతి ఇది నా జెండా అని గర్వంగా చెప్పే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని ఆయన పేర్కొన్నారుపం చాయతీ ఎన్నికల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రతి పోరాటం వరకు, లగచర్లలో గిరిజ నులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన తీరుకు వ్యతిరేకంగా, రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టిన అన్యాయంపై, ‘ఆరు గ్యారంటీలు 420 హామీలు’పై ప్రజా తిరుగుబాటు కు నాయకత్వం వహించిన కార్యకర్తలను కేటీఆర్ అభినందించారుమూసీ నది పరివా హక ప్రాంతాల్లో జరుగుతున్న దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తిన సోదరులను, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూము ల ఆక్రమణకు నిరసనగా నిలిచిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అన్యాయానికి ఎదురు నిలుస్తున్న తెలంగాణ తమ్ముళ్లను, ఆడబిడ్డలను ప్రత్యేకంగా స్మరించారు. 2026వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ శు భసందరరేలో ఒకటే విషయం గుర్తుం చుకో వాలని పిలుపునిచ్చారుఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్ఎస్కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపు-ఓటములతో సంబం ధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరోవైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవస రమని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాటం, నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకుసాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమ వైపే ఉన్నాయని, అందుకే విజ యం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారకేంద్రం, రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వాదం, దైవ ఆశీర్వా దం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కు ట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్ఎస్ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. 2028 లో తిరిగి కేసీఆర్‌ను సీఎంగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్య మని, అదే తమ ధ్యేయమని స్పష్టం చేస్తూ, చిన్నచిన్న ఎదురుదెబ్బలను పెద్దగా పట్టించుకోకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# లొసుగులమయంగా బెంగాల్ ఎస్ఐఆర్

మొదటి పేజీ తరువాయి

సమర్పించింది. ఎస్ఐఆర్‌లోని అవకతవకలను సరిదిద్దాలని కోరింది.మతువాల భయాందోళనలు : తమ కమ్యూనిటీలో చాలామందికి ‘వారసత్వ డేటా’ లేనందున ఓటర్ల జాబితాలో తమ పేర్లు తొలగిస్తారనే భయాందోళనలు బంగ్లాదేశ్‌కు చెందిన హిందూ శరణార్థులు ప్రధానంగా వున్న మతువా కమ్యూనిటీలో వ్యక్తమవుతున్నాయి. సబార్ ఇనిస్టిట్యూట్ నిర్వహించిన ఒక అధ్యయనంలో వెల్లడైన అంశాలు వీరి ఆందోళనలను మరింత పెంచాయి. మతువాల ఆధిపత్యం కలిగిన నియోజకవర్గాల్లో గణనీయంగా ఓటర్ల తొలగింపులు జరిగినట్లు ఆ సర్వేలో వెల్లడైంది. వీరిలో చాలామందిని ‘శాశ్వతంగా తరలిపోయారు’ లేదా ‘ఆచూకీ తెలియలేదు’ అనే కేటగిరీల్లో చేర్చారు. ఇప్పటికే సామాజికంగా, ఆర్థికంగా వెనకబడి వున్న ఈ కమ్యూనిటీకి చెందిన వారి పేర్లు తాజాగా ఓటర్ల జాబితాలో లేకపోవడం గమనార్హంఎస్ఐఆర్ ప్రక్రియలో వ్యవస్థాగత తప్పులవ్యవస్థలోని సాంకేతిక సమస్య ముఖ్యంగా 2002నాటి ఓటర్ల జాబితా డేటా అసంపూర్తిగా మార్పిడి కావడంతో మ్యాపింగ్ సమస్య తలెత్తింది. ఓటర్లుగా జాబితాలో చేర్చాల్సినవారిని ‘మ్యాపింగ్ చేయనివారు’గా ముద్ర వేసే పరిస్థితికి దారి తీసింది. ఈ వ్యవస్థాగతమైన తప్పు వ ృద్ధుల్లో, వికలాంగుల్లో ఆందోళనలకు, ఇబ్బందులను కలిగించే అవకాశం వుంది.స్థానిక ఎన్నికల అధికారుల ఆందోళనలఒక వ్యక్తి చట్టబద్ధమైన ఓటరు అవునా, కాదా అని నిర?యించగలిగే స్థానిక ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల (ఇఆర్ఓ) చట్టబద్ధమైన పాత్రను ఈ ప్రక్రియలో పక్కకు నెడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు పాత్ర లేకుండా చేయడం, ఓటర్ల తొలగింపు నోటీసులు ఆటోమేటిక్‌గా రూపొందే కేంద్రీకృత పోర్టల్ ఎన్నికల కమిషన్ వద్దే వుండడం పట్ల ఇఆర్ఓలు, ఎఇఆర్ఓలు ఆందోళనలు, అభ్యంతరాలు వెలిబుచ్చుతున్నారు. ఓటరు పేరు తొలగింపు నోటీసులు జారీ చేయాల్సిన బాధ్యత చట్టప్రకారం ఇఆర్ఓలది, జాబితానుండి వారి పేర్లను తొలగించడానికి ముందుగా వారు చెప్పేవి వినేందుకు కనీసం అవకాశం వుండేది. తాజా పరిస్థితుల్లో ఆ అవకాశం వుండడం లేదు. కొన్ని కేసుల్లో ఇఆర్ఓల ప్రమేయం అసలు వుండడం లేదు. దీంతో వారిలో గందరగోళం నెలకొంది. పేర్లు ఎందుకు తొలగించారో తెలుసుకునే హక్కు ప్రజా ప్రాతినిధ్య చట్టం నిబంధనల మేరకు ఓటర్లకు వుంది. కానీ ఇక్కడ అది ఉల్లంఘించబడుతోందిబాధితులు హిందూ శరణార్థులే : సిపిఎం నేత కాంతి గంగూలీ వ్యాఖ్యలఎస్ఐఆర్ చాలా పెద్ద సవాలుగా మారిందని సిపిఎం సీనియర్ నేత, మాజీ మంత్రి కాంతి గంగూలీ వ్యాఖ్యానించారు. ఈ ప్రక్రియను మరింత సజావుగా, ఎలాంటి అవకతవకలు లేకుండా కచ్చితంగా సాగించాలంటే మరింత సమయం కేటాయించాల్సిన అవసరం వుందని ఆయన స్పష్టం చేశారు. కేవలం రెండు మూడు నెలల్లో పూర్తి చేయడానికి బదులుగా సుదీరికాలంలో అమలు చేయాల్సి వుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సాగుతున్న ఈ ప్రక్రియ వల్ల అధికంగా ప్రభావం పడేది హిందూ శరణార్థులపైనే అని అన్నారు. వారంతా బంగ్లాదేశ్ నుండి పారిపోయి పశ్చిమ బెంగాల్‌లో స్థిరపడిన హిందువులేనన్నారు. 82 ఏళ్ల కాంతి గంగూలీ శుక్రవారం డాక్యుమెంట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాల్సి వుంది. భారతదేశం చాలా పెద్ద దేశమని, జనాభా ఎక్కువని, ఇటువంటి చోట్ల ఓటర్ల జాబితాను మరింత మెరుగైన రీతిలో సవరించాలంటే మరింత సమయమివ్వక తప్పదని అన్నారు. ”నేను సుందర్‌బన్స్ ప్రాంతానికి చెందిన వ్యక్తిని. బంగ్లాదేశ్ నుండి వచ్చి ఇక్కడ నివసిస్తున్న హిందువులు పెద్ద సంఖ్యలో వున్నారు. తాజా ప్రక్రియ వల్ల ప్రభావం పడేది వారిపైనే’ అని అన్నారు. ఓటర్లు గందరగోళపడకుండా, ఊహాగానాలు, నిర్ధారణ కాని అంశాలు ప్రచారమవకుండా వుండేలా ఎన్నికల కమిషన్ సక్రమ మార్గదర్శకాలు జారీ చేయాలని గంగూలీ సూచించారు.

# ఈ ఏడాది 12 వందేభారత్ స్లీపర్ రైళ్లు

మొదటి పేజీ తరువాయి

ంటుందన్నారు. మధ్య తరగతిని దృష్టిలో పెట్టుకొని టికెట్ ధరలు నిర?యించినట్లు చెప్పారు. ఆరు నెలల్లో మరో ఎనిమిది రైళ్లు సిద్ధమవుతాయని, ఈ ఏడాదిలో మొత్తం 12 రైళ్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. 11 థర్డ్ ఏసీ, నాలుగు సెకెండ్

, ఒక ఫస్ట్ ఏసీ పెట్టెలుండే ఈ రైల్లో 823 మంది ప్రయాణించవచ్చు. గంటకు 180 కి.మీ. గరిష‘ వేగంతో వెళ్లేందుకు వీలుగా రైలును తయారుచేసినా ప్రస్తుతానికి దీనిని 120-130 కి.మీ. వేగంతో నడిపిస్తారు.

# స్విస్ బార్‌లో భారీ పేలుడు

మొదటి పేజీ తరువాయి

ఆసుపత్రులకు తరలించారు. భ ద్రతా చర్యల్లో భాగంగా ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకుని. బాధితుల బంధువుల కోసం ప్రత్యేక హెల్ప్‌లై ఏర్పాటు చేశారు.బార్‌లో వందలాది మందిపేలుడు సమయంలో బార్‌లో వంద మంది ఉన్నారని అధికారులు అంటున్నారు. అయితే.. అంతకు మించే జనం గుమిగూడారని స్విస్ మీడియా సంస్థలు కథనాలు ఇస్తున్నాయి. బార్‌లోని బేస్‌మెంట్‌లోనే 400 మంది ఉన్నారని నివేదికలు ఇస్తున్నా యి. దీంతో మ ృతులు, క్షతగాత్రుల సంఖ్యపై స్పష్టత రావాల్సి ఉందిబాణసంచా పేల్చడంతోనేఅయితే బార్‌లో కాల్పులు, పేలుడు సంభవించినట్లు తొలుత కథనాలు వెలువడ్డాయి. కానీ ఈ ప్రమాదం కాల్పుల వల్ల జరగలేదని, బాణసంచాపేలి ప్రమాదం జరిగినట్లు స్థానిక పోలీసులు మీడియా సమావేశంలో అనుమానం వ్యక్తం చేశారు. దురెటనపై కేసు దర్యాప్తు ముమ్మరం చేస్తున్నట్లు వెల్లడించారు. స్విస్ వార్తా సంస్థ బ్లిక్ ప్రకారం.. కచేరీ సమయంలో కాల్చిన బాణసంచా పేలి మంటలు చెలరేగడం వల్లే ప్రమాదం సంభవించి ఉండవచ్చని కథనాల్లో పేర్కొంది.

## కృత్రిమ మేధ దేశ ఆర్థిక భవిష్యత్తును నిర్ణయిస్తుం

మొదటి పేజీ తరువాయి

చేయడంలో యువత ముందుండాలని సూచించారు. జ్ఞానం సామాజిక బాధ్యతతో కూడినప్పుడు దేశం మరింత బలంగా ఎదుగుతుందని రాష్ట్రపతి ద్రౌప ముర్ము స్పష్టం చేశారు

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన బండి సుధాకర్ గౌడ్



హైదరాబాద్, జనవరి 01,తరంగాలు :హైదరాబాద్ లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి సుధాకర్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డికి పూల బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జనవరి 1ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించినట్లు సీఎం పేర్కొన్నారు. ఈ భేటీ సౌహార్ధపూర్వక వాతావరణంలో కొనసాగిందని అధికార వర్గాలు వెల్లడించాయి.??

# సమష్టిగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలి

### జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి, 1 జనవరి, తరంగాలు: జిల్లాలో సమష్టిగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు క ృషి చేద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.గురువారం డాక్టర్ సత్య శారద తన ఛాంబర్లో జాతీయ రోడ్డు మాసోత్సవం సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యం లో ప్రచురించబడిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలకు సంబంధించిన ఫ్లెక్సీ, పోస్టర్లు, కరపత్రాలను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి ఒకటి నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు రవాణా శాఖ అధికారులు వివిధ కార్యక్రమాలు చేపటడుతున్నట్లు తెలిపారు. సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ అందరు పాటించేలా పెద్ద ఎత్తున అవగాహన తీసుకురావాలని పేర్కొన్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని తద్వారా వారి తల్లిదండ్రులకు వివరించేలా చూడాలని చెప్పారు. ఇందుకు ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.నిర్లక్ష్యముగా, అతివేగము, డ్రంకన్ డ్రైవ్, మొబైల్ ఫోను మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడపవద్దని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో అధికారులు విద్యార్థులను విస్తృతంగా భాగస్వాములు చేయాలని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బ్లాక్ స్పాట్స్ వద్ద తగిన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు రవాణా శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్, జిల్లా రవాణా శాఖ అధికారి శోభన్ బాబు ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు,ఆర్టీసీ డిపో మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల భాగస్వామ్యంతోనే జిల్లాగా ప్రగతి సాధ్యం

### జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా పనిచేయాలి-వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య డాక్టర్ శారద

### కలెక్టరేట్ లో అట్టహాసంగా సాగిన నూతన సంవత్సర వేడుకలు



వరంగల్ ప్రతినిధి, జనవరి 01, తరంగాలు: జిల్లా ప్రజలు సుభిక్షంగా జీవించడానికి ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేయుటకు భాగస్వామ్యులు అయినప్పుడే జిల్లా సమగ్ర అభివ ృద్ధి సాధ్యమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం కలెక్టర్ కానారేన్స్ హాల్లో వివిధ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్- డిఆర్డిఏ) ఉద్యోగుల తో పాటు వివిధ శాఖల ఉద్యోగులు ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ సత్యసారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ ఆర్డిఓ సుమ, సీఈవో, డిఆర్డిఓ రామ్ రెడ్డి లకు పుష్పగుచ్చాల అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి మిఠాయి పంపించేశారు. అనంతరం సెర్ప్, గ్రామీణ అభివ ృద్ధి సంస్థ, రెవిన్యూ శాఖల ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తోపాటు వివిధ శాఖల 2026 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీలను, ఆవిష్కరించారు.కలెక్టర్ సత్యసారద మాట్లాడుతూ... జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా జీవించాలని, ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్లో నిర్వహించే నూతన సంవత్సర వేడుకలు జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు భారీగా తరలివచ్చి పోటాపోటీగా నూతన క్యాలెండర్ డైరీలను ఆవిష్కరించడంతో కలెక్టరేట్ ప్రాంగణమంతా సంతోషాల సందడితో జాతర వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో సెర్ప్ – జిల్లా గ్రామీణ అభివ ృద్ధి సంస్థ, రెవెన్యూ, పోలీస్, విద్య వైద్య ఆరోగ్య వ్యవసాయ శాఖ అధికారులు ఉద్యోగులు టీఎన్జీవో, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ ఉద్యోగ సంఘాల నాయకులు, ఆదరసంది, రాజీరు, కాందారి సారయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిలు గోలి కొమురయ్య గూగులోత్ వెంకన్న డిఆర్డిఏ ఏపీ డి రేణుకా దేవి, వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు మర్రి దాసు అనిల్ కుమార్, రేవతి, వరలక్ష్మి, ఏ, సుధాకర్ శ్రీనివాస్, లవ కుమార్, వనమ్మ రంగు కిరణ్, సుధాకర్ రమేష్ రాజీర్, ఏలియా, శ్యా%శీ%సన్ మోహన్ బాబు రాజయ్య, రాజు, రమేష్, సుజాత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు





### సిగరెట్లు, బీడీలు, పాన్ మసాలా ధరలు పెంపు ఫిబ్రవరి 1 నుంచి కొత్త పన్నుల



న్యూఢిల్లీ, జనవరి 1):సిగరెట్లు, బీడీలు, పాన్ మసాలా సహా పొగాకు ఉత్పత్తుల ధరలు త్వరలో పెరగనున్నాయి. వీటిపై జీఎస్టీతో పాటు అదనపు ఎక్సైజ్ సుంకం, కొత్త సెస్సులు విధించనున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించిం. ఫిబ్రవరి 1 నుంచి ఈ పెరిగిన ధరలు అమల్లోకి వస్తాయని కేంద్రం స్పష్టం చేసిం. కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం, ఫిబ్రవరి 1 నుంచి పాన్ మసాలా, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులపై 40 శాతం జీఎస్టీ విధించనున్నారు. బీడీలపై మాత్రం 18 శాతం జీఎస్టీ కొనసాగనుం. దీనితో పాటు పొగాకు, సంబంధిత ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం కూడా విధించనున్నారు. పాన్ మసాలాపై ప్రత్యేకంగా ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్సు అమలు చేయనున్నారు. గతంలో అమల్లో ఉన్న కంపన్‌సేషన్ సెస్సు స్థానంలో ఈ కొత్త సెస్సును ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రం తెలిపిం. మరోవైపు చూయింగ్ టొబాకో, జర్దా సెంటెడ్ టొబాకో, గుట్కా తయారీలో వినియోగించే ప్యాకింగ్ యంత్రాలపై కూడా అదనపు పన్నులు ఛించనున్నారు. గుట్కా ప్యాకింగ్ యంత్రాల సామర్థ్య నిర్ధారణ, సుంకం వసూలుకు సంబంధించిన కొత్త నియమాలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడించిం. దీంతో పొగాకు ఉత్పత్తుల తయారీ వ్యయం మరింత పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.పాన్ మసాలాపై ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్సు, పొగాకుపై ఎక్సైజ్ సుంకం ఛించేందుకు అనుమతించే రెండు కీలక బిల్లులను గత డిసెంబర్‌లో పార్లమెంట్ ఆమోంచిన విషయం తెలిసిందే. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, పొగాకు వినియోగాన్ని తగ్గించడమే ఈ నిర్ణయాల ప్రధాన లక్ష్యమని కేంద్రం పేర్కొంటోం. కొత్త పన్నుల అమలుతో వినియోగదారులపై ధరల భారం పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, ఆరోగ్య పరిరక్షణ కోణంలో ఇ అవసరమైన చర్యగా ప్రభుత్వం అభిప్రాయపడుతో

## మెట్‌పల్లిలో హనీ ట్రాప్ ముఠా గుట్టురట్టు

మోసంమెట్‌పల్లి, ):జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి పట్టణంలో అమాయక వ్యక్తులను, ముఖ్యంగా ధనవంతులను టార్గెట్ చేస్తూ సాగుతున్న హనీ ట్రాప్ ముఠాను పోలీసులు ఛేంచారు. మహిళలతో వల వేసి ఏకాంతంలో ఉన్న సమయంలో నగ్న వీడియోలు తీసి, వాటిని సోషల్ మీడియాలో పెడతామని బెదిరిస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న ఈ ముఠా వ్యవహారం స్థానికంగా సంచలనంగా మారిం. మెట్‌పల్లి దుబ్బవాడకు చెందిన కోరుట్ల రాజ్‌కుమార్ అలియాస్ రాజు ఈ ముఠాకు నాయకత్వం వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గతంలోనే పలు నేరాల్లో పాల్పడిన రాజుపై రౌడీ షీట్ ఓపెన్ చేసినట్లు పోలీసులు తెలిపారు. సులభంగా డబ్బు సంపాంచాలనే దురాశతో రాజు, భర్తకు దూరంగా ఉంటున్న బలుమూరి స్వప్న అనే మహిళతో కసి ఈ దందాకు తెరలేపినట్లు విచారణలో వెల్లడైంది. వీరితో పాటు బట్టు రాజశేఖర్, సుంకిటి వినోద్, పు అరుణ్, మాగని దేవా నర్సయ్యలు ముఠాగా ఏర్పడి నేరాలకు పాల్పడినట్లు పోలీసులు పేర్కొన్నారు.హనుమాన్ నగర్‌లో ఒక గదిని అద్దెకు తీసుకున్న ఈ ముఠా, మహిళల పట్ల బలహీనత ఉన్న ధనవంతుల ఫోన్ నంబర్లు సేకరించేది. అనంతరం స్వప్న ఫోన్‌లో కవ్వించేలా మాట్లాడి బాధితులను ఆ గకి రప్పించే. వారు లోపలికి వెళ్లి నగ్నంగా ఉన్న సమయంలో నింతులు అకస్మాత్తుగా గదిలోకి ప్రవేశించి మొబైల్ ఫోన్లలో వీడియోలు తీసేవారు. ఆ వీడియోలను బయటపెడతామని బెరించి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. మూడు నెలల క్రితం మెట్‌పల్లికి చెంన ఒక వ్యాపారిని ఈ ముఠా టార్గెట్ చేసిం. డిసెంబర్ 28న అతడిని గకి పిలిపించి నగ్న వీడియోలు తీసి, విషయం బయటకు రాకుండా ఉండాలంటే రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే చంపేస్తామని బెరించారు.

# క్రీడలతో బంగారు భవిష్యత్తు

### చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి-మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్





పర్వతగిరి, జనవరి 01,తరంగాలు : చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలోని పల్లవి మోడల్ స్కూల్ నందు వరంగల్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 44వ తెలంగాణ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ ఛాంపియన్షిప్–2025 పోటీలకు ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ హాజరై ఫైనల్ కు చేరిన యాదాద్రి భువనగిరి జిల్లా వర్సెస్ సంగారెడ్డి జిల్లా బాయ్స్ టీమ్స్ మరియు నల్గొండ జిల్లా వర్సెస్ మహబూబాబాద్ జిల్లా గర్ల్స్ టీమ్స్ ను టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో షూటింగ్ బాల్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులు కూడ చదువుకే ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వకుండా క్రీడాల్లో కూడ విద్యార్థులు రాణించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. క్రీడాల వైపు విద్యార్థులు మొగ్గ చూపక పోవడంతో ఒలింపిక్స్ లో దేశానికి పథకాలు రావడం లేదన్నారు. క్రీడాల్లో కూడ విద్యార్థులకు గుర్తింపు వస్తుందని చెప్పారు. క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయాని చెప్పారు. ఈ కార్యక్రమంలో పల్లవి స్కూల్ యాజమాన్యం, స్థానిక, మండల నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు టీజేఎఫ్ అండగా ఉంటుంది

**టి యు డబ్ల్యూ జే టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

**ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు తిరిగి రెండోసారి ఎన్నిక**

**అట్ట హాసంగా న్యూ ఇయర్ వేడుకలు**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 01 తరంగాలు : జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టిజెఎఫ్ అండగా ఉంటుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోటి ఆదినారాయణ అన్నారు. నూతన సంవత్సర సందరరేగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం న్యూ ఇయర్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజేఎఫ్ )జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు న్యూ ఇయర్ కేక్ ను కట్ చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీ (టీజేఎఫ్) మహాసభ గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన ఎంతటి కష్టం వచ్చినా తమ యూనియన్ అండగా నిలుస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్లు, హెల్త్ కార్డుల ఇతర జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో పాలక పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయని, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం చేసే ఉద్యమాలలో తమ యూనియన్ ముందుంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరగబోయే ఆందోళన కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందరరేగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... ప్రెస్ క్లబ్ కమిటీ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రెస్ క్లబ్ సుందరంగా రూపు దిద్దుకుందని ఇదే సమిష్టి కృషితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు తిరిగి రెండోసారి ఎన్నికగురువారం జరిగిన ప్రెస్ క్లబ్ కమిటీ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ (టీజేఎఫ్) కమిటీ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా కొరకొప్పల రాంబాబు, కోశాధికారి బిక్కీ గోపి తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పానకాలరావు, వి5 యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్ .వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా , మూల జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, దండాల ప్రభాకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శులుగా నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, పులి శ్రీను, ఈసీ మెంబర్లుగా ఎ .మురళి, లక్ష్మణ్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, శంకర్,అప్పారావు, విశ్వ సేన రవీందర్, రోసి రెడ్డి, శ్రీధర్, రాజేంద్రప్రసాద్ తోపాటు మొత్తం 21 మందితో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సంతోష్, మహిళ ప్రతినిధి వంగూరి ఈశ్వరి, గోవింద్ ,నాయకులు పెంటి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్,నాగరాజు, ఐలయ్య, ప్రసాద్, ఆదినారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు



# ఖమ్మంలో కలకలం

**నడిరోడ్డుపై పెద్దమ్మను చంపిన రౌడీషీటర**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 01 తరంగాలు : ఖమ్మం: ఖమ్మం నగరంలో గురువారం సాయంత్రం దారుణ ఘటన చోటు చేసుకుంది. ఇంటి ముందు కూర్చుని మిరపకాయల తొడిమలు తీస్తున్న పెద్దమ్మను నడిరోడ్డుపైనే కత్తితో పొడిచి చంపాడు ఆమె మరిది కుమారుడు. ఈ ఘటన ఖమ్మంలోని త్రీ టౌన్ ప్రాంతంలో తీవ్ర కలకలం రేపింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఘటన పూర్వాపరాల్లోకి వెడితే..యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నాతాళ్లగూడేనికి చెందిన మోటె రాములమ్మ (70), యాదగిరి దంపతులు బతుకుదెరువుకోసం ఖమ్మం వచ్చి బొక్కలగడ్డ ప్రాంతంలో జీవిస్తున్నారు. యాదగిరి సోదరులకు నాతాళ్లగూడెంలో ఐదెకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిని యాదగిరి మరణానంతరం అతని భార్య రాములమ్మ తన కుమార్తె పేరు మీద రాసింది. సోదరుల్లో యాదగిరి పెద్దవాడు కావడంతో మరణానంతరం రాములమ్మ ఈ భూమిని తన కూతురు పేరుమీద రాసినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంలో యాదగిరి సోదరుల వారసుల మధ్య గొడవలు కూడా జరుగుతున్నాయి. ఘటనా స్థలంలో నిర్జీవంగా రాములమ్మ, రోదిస్తున్న బంధువులుఈ నేపథ్యంలోనే రాములమ్మ తనకు రాసిన ఐదెకరాల భూమిని ఆమె కూతురు సేద్యం చేసుకుంటుండడంతో యాదగిరి సోదరుల కుటుంబాల మధ్య వివాదం మరింత ముదిరింది. గ్రామ పెద్దలు ఈ విషయంలో ఇటీవలే పంచాయతీ నిర్వహించి, వివాదం పరిష్కారమయ్యేవరకు భూమిని ఎవరూ సేద్యం చేయవద్దని తీర్మానించారు. అయినప్పటికీ రాములమ్మ కూతురు మరోసారి భూమిని సేద్యం చేసింది. ఈ భూమి విషయంలోనే రాములమ్మ మరిది కొడుకు శేఖర్ కూడా పంచాయతీకి దిగాడు. గురువారం సాయంత్రం రాములమ్మ తన ఇంటి ముందు కూర్చుని మిరపకాయల తొడిమలు తీస్తుండగా, శేఖర్ అక్కడికి వచ్చి భూవివాదంపై పెద్దమ్మ రాములమ్మతో



వాగ్వాదానికి దిగాడు. ఈ సందర్భంగా ముందస్తుగానే తన వెంట తెచ్చుకున్న కత్తితో శేఖర్ రాములమ్మ ఊపిరితిత్తుల్లో బలంగా పొడిచాడు. అనూహ్య ఘటనలో తీవ్రంగా గాయపడిన రాములమ్మ నడిరోడ్డుపై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. సంఘటనా స్థలంలో పోలీసులుఈ ఘటనలో తనను నిలువరించే ప్రయత్నం చేసిన మహేష్ అనే వ్యక్తిని కూడా శేఖర్ తీవ్రంగా గాయపరిచాడు. ఆ తర్వాత శేఖర్ త్రీ టౌన్ పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. శేఖర్ పై త్రీటౌన్ పోలీస్ స్టేషన్ లో రౌడీషీట్ నమోదై ఉన్నట్లు కూడా సమాచారం. భూవివాదమే రాములమ్మ హత్యకు కారణంగా భావిస్తున్న త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు


## బసవతారకం కాలనీలో పంచాయతీ సర్పంచ్ కాశమ్మ కు ఘన సన్మానం

**రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్,చైర్మన్ కొత్వాల**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 01 తరంగాలు : ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పాల్వంచ మండలం పరిధిలోని బసవతారకం కాలనీ పంచాయతీకి సర్పంచ్ గా ఎన్నికైన జర్పుల కాశమ్మను రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సన్మానించారు. బసవతారకం కాలనీలోని ఆమె స్వగృహంలో కొత్వాల సర్పంచ్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు భవాని, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,జనవరి. 01, తరంగాలు:తాళ్ల పూసపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య-సురాంభ ల కుమార్తె రాజేశ్వరి-నరేష్ దంపతుల కుమార్తె ఆద్య-నయన గౌడ్ ల పల పుష్పాలంకరణ వేడుక గురువారం జరిగాయి..తాళ్ల పూస పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య తన మనవరాలి పుష్పాలంకరణ వేడుకకు హాజరవ్వాలని గోపా డివిజన్ అధ్యక్షులు, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ను ఆహ్వానించగా గురువారం జరిగిన పుష్పాలంకరణ వేడుకలో హాజరై చిన్నారిఆద్య-నయన లను ఆశీర్వదించారు..ఈ సందరరేగా చిన్నారితో పాటు కుటుంబ సభ్యులకు పట్టు వస్త్రాలను బహుకరించారు.ఈ వేడుక కార్యక్రమంలో రాచర్ల రాములు,పెట్టేరు వెంకన్న, బోయిని ఉప్పలయ్య, అల్లాడి వెంకన్న, బత్తుల రమేష్,బండి అశోక్, జంపాల భాస్కర్, వల్లాల శ్రవణ్, బండారు ప్రభాకర్, నరేటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 01 తరంగాలు : భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలను సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా పోలీస్ శాఖ తరపున పోలీస్ సిబ్బందికి, హెూంగార్డ్, ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ యంత్రాంగం చేసిన సమిష్టి కృషి ఫలితమే నేడు సంతోషకరమైన వాతావరణంలో వేడుకలు జరుపుకుంటానమని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం జిల్లా పోలీసు యంత్రాంగం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా %డ% ఆర్డర్ ప్రసాద్ రావు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఏసీపీలు, అర్ఐలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ కమిషనర్ కార్యాలయ మినిస్ట్రీయల్ స్టాఫ్, పాల్గొన్నారు.



## బాధ్యతాయుత విధినిర్వహణతో డిపిఓ గా ఆశాలత ప్రజల మన్ననలు పొందారు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి-ఆశాలత ను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 31 తరంగాలు : పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో గత 31 సంవత్సరాలుగా డిపిఓ ఆశాలత వివిధ హెూదాలలో పనిచేస్తూ అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఎన్ఎస్పీ క్యాంప్‌లోని డి.పి.ఆర్.సి. మీటింగ్ హాల్‌లో ఉద్యోగ విరమణ పొందిన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆత్మీయాభినందన సన్మాన మహెూత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి డిపిఓ దంపతులు ఆశాలత కమల్ రాజ్ లను జిల్లా కలెక్టర్ పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ఆశాలత చూపిన నిబద్ధత, క్రమశిక్షణ ఇతర అధికారులకు ఆదర్శప్రాయమని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీల బలోపేతం, ప్రజలకు మెరుగైన సేవలతో ఆమె చేసిన కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ అన్నారు. ఉద్యోగ జీవితం అంతటా అంకితభావంతో పనిచేస్తూ శాఖకు మంచి పేరు తెచ్చారని, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నారని గుర్తుచేశారు. విధినిర్వహణలో నిరంతరం తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యుల సహకారం కూడా ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆశాలత కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందభరితమైన భావి జీవితాన్ని గడపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాస్, హౌసింగ్ పిడి బి. శ్రీనివాస్, వెంకటపతిరాజు, రాజేంద్ర ప్రసాద్, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు, విజయలక్ష్మి, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన డాక్టర్ తుమ్మల యుగంధర్



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 01 తరంగాలు : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని డాక్టర్ తుమ్మల యుగంధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా నూతన సంవత్సర శుభాకాంక్షలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా డాక్టర్ తుమ్మల యుగంధర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో సాగింది

# వరి రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

### మండల వ్యవసాయ శాఖ అధికారిణి రామడుగు వాణి

పాలేరు ఆర్సీ,01 జనవరి ( తరంగాలు) : వరి సాగు చేసే రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారిని రాముడు రైతులకు సూచించారు. గురువారం కూసుమంచి మండలంలోని తురకగూడెం గ్రామంలో గణపరపు ఉపేందర్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో డ్రమ్ సీడర్ ద్వారా నేరుగా వరి విత్తే విధానాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరుగా విత్తే పద్ధతులైనటువంటి వెదజల్లడం, డ్రం సీడర్ లాగడం, సీడ్ కం ఫర్టి డ్రిల్లు పద్ధతులను అవలంబించడం ద్వారా ఖర్చు తగ్గించుకోవచ్చని సూచించారు. ఈ పద్ధతుల ద్వారా విత్తనాలపై పెట్టే ఖర్చు సగానికి సగం తగ్గడంతో పాటు నాటుపెట్టేందుకు కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని సుమారు ఎకరానికి రూపాయలు 7000 నుండి 8000 వరకు ఆదా చేయవచ్చని అంతేకాకుండా నాటు పెట్టే విధానం లేనందువలన పంట కాలం 10 నుండి 15 రోజులు ముందుగా వస్తుందని, కూలీల కొరత సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. కావున అధిక సంఖ్యలో రైతులందరూ సులువైన ఈ పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి జానీ, రైతులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి పొన్నం ప్రభాకర్

### ఆర్టిఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

జనగామ ప్రతినిధి, జనవరి 01,తరంగాలు : రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.గురువారం ఆర్టిఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల పోస్టర్ నురాష్ట్ర రవాణా అండ్ బీసీ సంక్షేమ శాఖ





మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య, జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షైక్ , డీటీసీ వాణి మరియు జనగామ డి టి ఓ, జీవీఎస్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంప్రొన్నం ప్రభాకర్, తెలంగాణ విప్ బీర్లా ఐలయ్య మాట్లాడుతజాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలో యువకులు, విద్యార్థులు అందరూ పాలుపంచుకోవాలని, ప్రతి ఒకరు రోడ్డు భద్రతా మీద ప్రతిజ్ఞ చేయాలని చెప్పారుజనగామ జిల్లా కలెక్టర్ మాట్లాడుతజాతీయ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, అందరూ సురక్షితంగా ఉండాలని సూచించారతెలంగాణ రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ చిలువేరు అభి గౌడ్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. అలాగే నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపార ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఏ మెంబర్ ఆకుల నరసింహ , భువనగిరి జిల్లా కలెక్టర్, ఆర్టీవో శాఖా అధికారులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే రేవూరికి మండల కాంగ్రెస్ పార్టీ

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



సంగెం జనవరి 01 తరంగాలు

నూతన సంవత్సరం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ని అనుమకొండలోని తన నివాసంలో సంగెం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులుకందగట్ల నరహరి గుమ్మడి హరిబాబు వీరమ్మ గోపి సింగ్ మునుకుంట్ల కోటేశ్వర్ దండ నరేష్ ఉప సర్పంచ్ గుంటూరు పల్లి వెంకటయ్య మాజీ సర్పంచ్ కుంటపల్లి నల్లబెల్లి మాజీ సర్పంచ్ కొట్టం సంపత్ పాశం రాజ్ కుమార్ మీట్టుపల్లి ప్రవీణ్ రాంబాబు పాల్గొన్నారు.

# జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులు కలసికట్టుగా కృషి చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ -డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి,01 జనవరి, తరంగాలు: 2026 సంవత్సరంలో సరికొత్త ప్రణాళికలతో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు జిల్లా అధికారులు కలసికట్టుగా క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవిన్యూ అధికారి విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీఓ లు ఉమారాణి, సుమా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, తహాశీల్దార్లు, టీఎన్జీవోస్ నాయకులు కలెక్టరేట్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్, ట్రెసా సమక్షంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కేక్ కట్ చేసి 2026 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకున్నారు. అధికారులు సిబ్బంది కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాలలు, ఉద్యోగులుటవల్స్ బెడ్ షీట్స్, బ్లాంకెట్స్, బుక్స్ పెన్నులు వాటర్ బాటిల్స్ జిల్లాపూల బొకేలు అందజేసూకలెక్టర్ డాక్టర్ సత్య శారదకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ నూతన ఉత్సాహంతో నూతన సంవత్సరంలో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం టీజీఓ, టీఎన్జీవో, ట్రెస్సా యూనియన్ల క్యాలెండర్, డైరీలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈఓ ఇంచార్జ్ డిఆర్డిఓ రాం రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సుమ,ఉమారాణి లు, టీఎన్జీవో ప్రెసిడెంట్ బోనాల కిషన్, ఆర్డిఓ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఫణి కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు పరస్పరం తెలియజేశారు



# గందరగోళంగా డివిజన్లు!

### కొరవడిన శాస్త్రీయత అంతా అధికారుల ఇష్టారాజ్యమే!

### మేడ్చల్‌కు తీవ్ర అన్యాయం



మేడ్చల్, : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పునర్వ్యవస్థీకరణ తీరు అయోమయానికి, గందరగోళానికి గురిచేస్తోంది. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా అధికారులు కార్యాలయంలోనే కూర్చొని డివిజనులు, జోనులు విభజన చేయడంతో అనేక సమస్యలు, అపోహలు తెచ్చిపెడుతోంది. దేనిని ప్రామాణికంగా తీసుకుని పునర్వ్యవస్థీకరించారో ఎవరికి అర్థం కావడం లేదు. రింగ్ రోడ్డు వరకు విస్తరించాలని ఏకైక లక్ష్యంగానే పునర్వ్యవస్థీకరణ చేశారే గాని ప్రజల సౌకర్యాలను, జీవన ప్రమాణాలను, ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోలేదు. పునర్వ్యవస్థీకరణలో శాస్త్రీయత కనిపించడం లేదుగతంలో ఆరు జోన్లు ఉండగా 12 జోన్లకు పెంచారు. జోన్లను ఇష్టానుసారంగా ఏర్పాటు చేశారు. మేడ్చల్ జిల్లా కు చెందిన కూకట్పల్లి జోన్ ఇదివరకే జిహెచ్ఎంసి లో ఉంది. కొత్తగా మేడ్చల్ జిల్లాకు చెందిన మూడు జోన్లు కుతుబుల్లాపూర్, మల్కాజ్గిరి, ఉప్పల్ ఏర్పాటు చేసినప్పటికీ ఇవి ఎప్పటినుంచో జిహెచ్ఎంసి పరిధిలోనే ఉన్నాయి. కొత్తగా జిహెచ్ఎంసి లో వీలైనమైన మున్సిపాలిటీలు కార్పొరేషన్ల పరిధిలో ఒక్క జోన్ కూడా ఏర్పాటు చేయలేదు. మేడ్చల్ జిల్లాకు చెందిన నాలుగు కార్పొరేషన్లు, 9 మున్సిపాలిటీలు జిహెచ్ఎంసి లో విలీనమయ్యాయిపోలీస్ కమిషనరేట్‌లు అంతే! ప్రభుత్వం కొత్తగా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ను ఏర్పాటు చేసింది. పాతవాటి పరిధిలో మార్చింది. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పేరు మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ రేటుగా మార్చింది. వీటి పరిధిలో కూడా ఇష్టరాజ్యంగా నిర?యించారు. ప్రజల సౌకర్యాన్ని, అడ్మినిస్ట్రేషన్ పరంగా ఇబ్బందులు ద ృష్టిలో పెట్టుకొని పరిధి నిర?యించాల్సి ఉండగా ఆదరాబాదరగా చేశారు. రాజీవ్ రహదారిలో షామీర్పేట్ పోలీస్ స్టేషన్ మల్కాజిగిరి కమిషనరేట్ లో చేర్చి, దాని తర్వాత ఉన్న జినోము వ్యాలీ పోలీస్ స్టేషన్ సైబరాబాద్ కమీషనరేట్లో చేర్చారుమేడ్చల్ జోన్ ను తీసేసి కుత్బుల్లాపూర్ జోన్ ఏర్పాటు చేశారు. మేడ్చల్ జోన్ ఎందుకు తీసేయాల్సి వచ్చిందో అధికారులకే తెలియాలి. జిహెచ్ఎంసి మూడు కార్పొరేషన్లకు తుది రూపం వచ్చిన తర్వాత మున్సిపల్ సరిహద్దు ఆధారంగా కమీషనరేట్ల పరిధి నిర?యిస్తే పాలనాపరంగా సౌలభ్యంగా ఉండేది. కార్పొరేషన్లు పూర్తికాకముందే కమిషనరేట్ పరిధి మార్చారుమేడ్చల్‌కు తీరని అన్యాయం జిహెచ్ఎంసి, పోలీస్ కమిషనరేట్ ల పునర్విభజనలో మేడ్చల్ కు తీరని అన్యాయం జరిగింది. ఒకప్పుడు మేడ్చల్ తాలూకా కుతుబుల్లాపూర్, నిజాంపేట్, కొంపల్లి, మేడ్చల్, కీసర ,ఘట్కేసర్ మల్కాజ్గిరి, బోడుప్పల్ వరకు విస్తరించి ఉండేది. అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా అంతే పెద్దగా ఉండేది. కానీ నేడు జిహెచ్ఎంసి సర్కిల్ కు పరిమితమైంది. మేడ్చల్ జోన్ ఏర్పాటుచేసే అవకాశం ఉన్నప్పటికీ చేయలేదు. కుత్బుల్లాపూర్ జోన్ కొత్తగా ఏర్పాటు చేసి అందులో మేడ్చల్ సర్కిల్ చేర్చారు.మిగతా జోన్లలో 4, 5 సర్కిల్ మాత్రమే ఉన్నాయి. కుతుబుల్లాపూర్ నుంచి మూడు సర్కిల్ తీసి షామీర్పేట్ కీసర కలిపి కొత్త జోన్ ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌలభ్యంగా ఉంటుంది. పోలీస్ డిపార్ట్మెంట్ మేడ్చల్ లో డివిజన్ కార్యాలయానికి పరిమితం చేసింది.

### కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు



హనుమకొండ ప్రతినిధి,జనవరి 01,తరంగాలు: 2026 నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. హనుమకొండ జిల్లా ప్రజల సంక్షేమం, అభివ ృద్ధి కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగం చేపడుతున్న చర్యలను అభినందించారు.జిల్లా అభివ ృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు,అధికారుల సమన్వయం మరింత బలోపేతం కావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఎమ్మెల్యే వెంట రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి శ్రీనివాస్ రావు ఉన్నారు

### బగార బువ్వ కోడికూర బిర్యానీ సెంటర్ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,జనవరి. 0 1, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో షాప్ యజమాని మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు పని కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన బగార బువ్వ కోడికూర మీల్స్ అండ్ కర్రీస్ షాప్ ప్రారంభోత్సవం గురువారం జరగగా ఈ ప్రారంభోత్సవ వేడుకలో గోపా డివిజన్ అధ్యక్షులు, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాణ్యమైన భోజనంతోపాటు క్వాలిటీ మైంటైన్ చేయాలని యజమానికి సూచించారు. కేసముద్రం మండల ప్రజలందరూ బగార బువ్వ కోడికూర షాప్ కు వచ్చి రుచి చూసి పోవాలన్నారు.

# కలెక్టర్ ను కలిసిన అడిషనల్ కలెక్టర్

### హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎన్.రవి.

హన్మకొండ ప్రతినిధి,జనవరి 01, తరంగాలు : హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా నియామకం అయిన నెమరుగొమ్ముల రవి గురువారం పదవి బాద్యతలు చేపట్టారు.అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేసి నూతన ఆంగ్ల సం. సందర్భే గా శుభాకాంక్షలు తెలియజేశారు.హన్మకొండ అదనపు కలెక్టర్ గా నియామకం అయిన రవి ఇంతకుముందు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆర్డీవోగా విధులు నిర్వహించారు.





# యానిమల్ వైబ్స్‌లో ప్రభాస్ కటౌట్

న్యూ ఇయర్ వేళ ప్రభాస్ ఫ్యాన్స్ కి సడన్ సర్ ప్రైజ్ ఇచ్చారు. సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' ఫస్ట్ లుక్ చూస్తుంటే బాక్సాఫీస్ దగ్గర మరోసారి వైల్డ్ జాతర ఖాయం అనిపిస్తోంది. అయితే ఈ పోస్టర్ చూడగానే సగటు సినిమా లవర్ కి వెంటనే గుర్తొస్తున్న సినిమా 'యానిమల్'. అచ్చం సందీప్ వంగా మార్క్ ఇంటెన్సిటీ, ఆ రా నెస్ ఈ పోస్టర్ లో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఫ్యాన్స్ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ప్రభాస్ ని ఒక కొత్త కోణంలో చూపించాడు దర్శకుడు.ముఖ్యంగా 'యానిమల్' సినిమాలో రణబీర్ కపూర్ గాయాలతో, రక్తం మరకలతో, చేతిలో మందు బాటిల్ తో కనిపించే సీన్స్ ఎంత ఇంపాక్ట్ క్రియేట్ చేశాయో మనకు తెలుసు. ఇప్పుడు 'స్పిరిట్' లో ప్రభాస్ ని చూస్తుంటే అచ్చం అదే వైబ్ రిపీట్ అవుతున్నట్లు అనిపిస్తోంది. ప్రభాస్ వీపు నిండా గాయాలు, చేతికి కట్లు, చేతిలో మందు గ్లాస్.. పక్కన హీరోయిన్.. ఇవన్నీ చూస్తుంటే వంగా తన ఫేవరెట్ 'వైలెన్స్' ని ఇక్కడ కూడా కంటిన్యూ చేస్తున్నాడని స్పష్టంగా అర్థమవుతోంది. ఆజానుబాహుడి ఒంటి నిండా ఆ గాయాలు చూస్తుంటేనే గూస్ బంప్స్ వస్తున్నాయిఇక ఈ పోస్టర్ లో హీరోయిన్ త్రీప్తి డిమ్రి ప్రెజెన్స్ కూడా ఆసక్తికరంగా ఉంది. ప్రభాస్ సిగరెట్ ని ఆమె లైటర్ తో వెలిగిస్తున్న తీరు చూస్తుంటే, వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా చాలా బోల్డ్ గా, వైల్డ్ గా ఉండేలా ఉంది. యానిమల్ లో హీరోయిన్ల పాత్రలను డిజైన్ చేసిన తీరుకు, ఇప్పుడు స్పిరిట్ లో ఈ స్టిల్ కి దగ్గరి పోలికలు ఉన్నాయి. వైట్ అండ్ వైట్ లో ప్రభాస్, వైట్ శారీలో త ృప్తి.. ఈ కాంట్రాస్ట్ వెనుక ఏదో బలమైన ఎమోషనల్ డ్రామా దాగి ఉందనిపిస్తోందినిజానికి ఇది ఒక పోలీస్ స్టోరీ అని సందీప్ ఎప్పుడో చెప్పాడు. కానీ ఈ పోస్టర్ లో ప్రభాస్ ని చూస్తుంటే ఒక సిన్సియర్ పోలీస్ లా కాకుండా, సిస్టమ్ ని ఎదిరించే రెబల్ లా, లేదా ఒక గ్యాంగ్ స్టర్ లా కనిపిస్తున్నాడు. లాంగ్ హెయిర్ తో, ఆటిట్యూడ్ చూపిస్తూ నిల్చున్న ప్రభాస్ లుక్ చాలా డిఫరెంట్ గా ఉంది. ఖాకీ చొక్కా వేయకపోయినా, ఆ కటౌట్ లో ఉన్న పవర్ చూస్తుంటే.. ఇది రెగ్యులర్ పోలీస్ డ్రామా కాదని, వంగా మార్క్ "మాస్ కాప్" సినిమా అని క్లారిటీ వచ్చేసిందిపైకి 'యానిమల్' ఛాయలు కనిపిస్తున్నా, సందీప్ రెడ్డి వంగాని అంచనా వేయడం అంత సులభం కాదు. అర్జున్ రెడ్డి నుంచి యానిమల్ వరకు ప్రతి సినిమాతో ఆడియెన్స్ ని సర్ప్రైజ్ చేస్తూనే వచ్చాడు. కాబట్టి ఈ గాయాల వెనుక, ఆ మందు బాటిల్ వెనుక మనం ఊహించని సరికొత్త కథ ఉండే ఛాన్స్ ఉంది. పోస్టర్ లో కనిపించే సిమిలారిటీస్ కేవలం శాంపిల్ మాత్రమే, థియేటర్లో అసలు విశ్వరూపం వేరేలా ఉండొచ్చు.

# పోటీని తట్టుకుని ఆ సినిమా నెగ్గుతుందా?

కన్నడలో సీనియర్ హీరో అయిన శివ రాజ్ కుమార్ అక్కడ స్టార్ హీరో అయినప్పటికీ తెలుగు ఆడియన్స్ కు బాగా దగ్గరైంది మాత్రం రజినీకాంత్ జైలర్ మూవీ వచ్చాకే. ఆ తర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న పెద్ది సినిమాలో గౌర్ నాయుడు అనే కీలక పాత్ర చేస్తూ తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు. ఆయన్ని అందరూ ప్రేమగా శివన్న అని పిలుచుకుంటారనే సంగతి తెలిసిందేఅయితే జైలర్ కంటే ముందు కూడా ఆయన తెలుగు సినిమాలో నటించారు కానీ ఆ క్యారెక్టర్లు పెద్దగా ఆడియన్స్ కు రీచ్ అవలేదు. గౌతమీపుత్ర శాతకరి? మూవీలో బుర్ర కథ సాంగ్ కు డ్యాన్స్ చేసిన శివన్నకు ఆ సినిమాలో బాలయ్యతో ఎక్కువగా సీన్స్ ఉండవు. అందుకే ఆ పాత్ర ఎవరికీ పెద్దగా గుర్తులేదు. ఇదిలా ఉంటే ఆయన నటించిన 45 అనే మూవీ గత వారం కన్నడలో రిలీజైందివిమర్శకుల ప్రశంసల్ని అందుకున్న 4ఈ మూవీలో శివన్నతో పాటూ ఉపేంద్ర కూడా నటించారు. అర్జున్ జన్య అనే డైరెక్టర్ ఈ మూవీతో డెబ్యూ ఇవ్వగా, క్రిటికల్ పాయింట్ తో తెరకెక్కిన 45 మూవీతో డైరెక్టర్ విమర్శకుల ప్రశంసలు కూడా అందుకున్నారు. డిసెంబర్ 25న రిలీజైన ఈ సినిమాకు కన్నడలో కలెక్షన్స్ బానే ఉన్నప్పటికీ సినిమాకు సూపర్ హిట్, బ్లాక్ బస్టర్ టాక్ అయితే రాలేదున్యూ ఇయర్ సందర్భరేగా తెలుగు వెర్షన్ రిలీజకానీ అలాంటి విభిన్న సినిమా న్యూ ఇయర్ సందర్భరేగా జనవరి 1న తెలుగులో రిలీజవుతుంది. మైత్రీ డిస్ట్రిబ్యూషన్ ద్వారా రిలీజవుతున్న ఈ సినిమాలో శివ రాజ్ కుమార్ అమ్మాయి వేషం వేసి అందరినీ ఆకట్టుకున్నారు. కన్నడలో ఎన్నో గొప్ప గొప్ప ప్రశంసలు అందుకున్న 45 మూవీ మరి తెలుగులో ఎలాంటి అయితే ఈ మూవీతో పాటూ జనవరిలాంటి సినిమాలు కూడా ఉన్నాయి.






# న్యూ ఇయర్ కోసం కాజల్ సరికొత్త మేకోవర్..

కాజల్ అగర్వాల్.. చందమామగా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న ఈ కాటుక కళ్ళ సుందరి ఎప్పటికప్పుడు తన అందంతో అభిమానుల హృదయాలను దోచుకుంటోంది. విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకున్న కాజల్ అగర్వాల్ సెకండ్ ఇన్నింగ్స్ లో కూడా వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారింది. ఇదిలా ఉండగా నూతన సంవత్సరం సందర్భరేగా కొత్త సంవత్సరంలో ఎలా ఉండబోతోంది అనే విషయాన్ని ముందుగానే ప్రకటిస్తూ అభిమానులను ఆకట్టుకుందితాజాగా ఇంస్టాగ్రామ్ ద్వారా కొన్ని ఫోటోలను పంచుకున్న కాజల్ అగర్వాల్.. అందులో కొత్త ఏడాదిలో ఇలా ఉండబోతున్నాను అన్నట్టుగా కొన్ని రకాల ఫోటోలను పంచుకుంది.అందులో బెడ్ పై పడుకొని లాప్టాప్ ముందు పెట్టుకుని ఒక ఫోటో షేర్ చేయగా.. మరొక ఫోటోలో మిర్రర్ ముందు స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిచ్చింది. మరికొన్ని ఫోటోలలో మేకప్ వేసుకుంటున్నట్టు.. ఇంకొన్ని ఫోటోలలో అందంగా తన మేకోవర్ ను రివీల్ చేసి ఈ కొత్త సంవత్సరం తన నటనతో మరింత బిజీగా మారనున్నట్లు ప్రకటించింది. అగర్వాల్. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవడంతో కాజల్ అగర్వాల్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు ఫాలోవర్1985 జూన్ 19న మహారాష్ట్ర బొంబాయిలో జన్మించిన ఈమె 2004లో హిందీ చిత్రమైన క్యూన్ హెూ గయా నా సినిమాలో చిన్న పాత్రతో నటనా రంగ ప్రవేశం చేసింది. ఆ తర్వాత తెలుగులో 2007లో నందమూరి హీరో కళ్యాణ్ రామ్ తో లక్ష్మీ కళ్యాణం సినిమాలో నటించి.. తన మొదటి సినిమాతోనే ప్రేక్షకులను మెప్పించింది. అదే ఏడాది వచ్చిన చందమామ సినిమాలో తన పాత్రతో భారీ పాపులారిటీ దక్కించుకుంది. ఇక తర్వాత రామ్ చరణ్ హీరోగా వచ్చిన మగధీర అనే ఫాంటసీ చిత్రంతో విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంఆ తర్వాత డార్లింగ్ , బృందావనం, మిస్టర్ పరెక్ట్, బిజినెస్ మాన్, నాయక్, గోవిందుడు అందరివాడేలే, టెంపర్, ఖైదీ నెంబర్ 150, నేనే రాజు నేనే మంత్రి , భగవంత్ కేసరి , తుపాకీ, మెర్సల్ ఇలా దాదాపు చాలా సినిమాలలో నటించి భారీ పాపులారిటీ అందుకుంది. ముఖ్యంగా తెలుగు, తమిళ్, హిందీ చిత్రాలతో తనకంటూ ఒక స్టేటస్ ను సొంతం చేసుకుంది కాజల్ అగర్వాల్.ఈమె సోదరి నిషా అగర్వాల్ కూడా నటి కావడం గమనార్హం

## కొత్త ఏడాది..
# మరో బోల్డ్ స్టెప్.. భయపడేదేలేదు..

న్యూస్ రీడర్ గా కెరీర్ ను ఆరంభించి.. యాంకర్ గా జబర్దస్త్ లో తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకుంది అనసూయ. ముఖ్యంగా బుల్లితెరకు గ్లామర్ ను పరిచయం చేస్తూ.. కామెడీ కార్యక్రమాలలో కూడా గ్లామర్ ఒలకబోసి తన అందాలతో మరింత పాపులారిటీ సంపాదించుకుంది. ముఖ్యంగా తన వాక్చాతుర్యంతో టీఆర్పీ రేటింగ్ అమాంతం పెంచేసి.. దాదాపు 9 ఏళ్ల పాటు నిర్విరామంగా జబర్దస్త్ లో కొనసాగి అందరి మన్ననలు పొందింది. అలా జబర్దస్త్ లో యాంకర్ గా భారీ పాపులారిటీ అందుకున్న ఈమె సినిమాలలో నటిగా అవకాశం అందుకొని.. మరింత క్రేజ్ దక్కించుకుంది. రంగస్థలంలో రంగమ్మత్తగా.. పుష్ప సినిమాలో దాక్షాయినిగా తన పాత్రలతో మెస్మరైజ్ చేసింది. అంతేకాదు రజాకార్ లాంటి మెసేజ్ ఓరియెంటెడ్ చిత్రాలలో కూడా నటించి నటిగా తానేంటో నిరూపించుకుంది అనసూయఅటు సినిమాలతోనే కాదు ఇటు సమాజంలో జరిగే పలు అంశాలపై కూడా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా స్పందించే ఈమె.. ఇటు బోల్డ్ గా ఫోటోలు షేర్ చేసి అందరిని ఆశ్చర్యపరుస్తూ ఉంటుంది. అంతేకాదు ఎవరు ఏమనుకున్నా తన లైఫ్ తన ఇష్టం అంటూ స్వేఛ ేజీవితాన్ని గడుపుతూ అడ్డొచ్చిన వారికి లెఫ్ట్ అండ్ రైట్ ఇస్తూ తనదైన శైలిలో దూసుకుపోతోంది. ఇక అలాంటి ఈమె న్యూ ఇయర్ 2026 సందర్భరేగా ఇంస్టాగ్రామ్ వేదికగా స్విమ్ సూట్ లో కొన్ని ఫోటోలు షేర్ చేసి మరోసారి రచ్చకు తెరలేపింది.అసలే గత కొన్ని రోజులుగా మహిళల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన కామెంట్లకు అనసూయ తనదైన శైలిలో స్పందించింది. అటు శివాజీ కూడా ఈమె వ్యాఖ్యలపై స్పందిస్తూ.. నేను మిమ్మల్ని ఇందులోకి లాగలేదు. కానీ మీరు అడ్డొచ్చారు.. తప్పకుండా మీరు రుణం తీర్చుకుంటాను అంటూ శివాజీ కామెంట్లు చేశారు.. అయితే ఎవరు ఎన్ని కామెంట్లు చేసినా తాను మాత్రం తగ్గేదేలే అని.. ఎవరికి భయపడను అంటూ మరొకసారి అందాలు ఆరబోస్తూ ఫోటోలు షేర్ చేసింది అనసూయదీనికి తోడు అదిరిపోయే క్యాప్షన్ కూడా జోడించింది ఈ ముద్దుగుమ్మ.. "అనసూయ.. అదే మహిళ.. అదే స్పైన్.. గ్రోత్.. ప్రశాంతత.. ఎటువంటి నాన్సెన్స్ లేకుండా ఈ సంవత్సరం కొనసాగాలని కోరుకుంటూ కొత్త ఏడాదిలోకి అడుగు పెడుతున్నాను. నాకు ఇష్టమైనవి చేస్తాను. ఎలాంటి ఇబ్బంది లేకుండా తింటాను. లిమిట్స్ లేకుండా ప్రయాణిస్తాను. భయమన్నదే లేకుండా మాట్లాడుతాను. గొప్పగా జీవిస్తాను. ఎక్కువగా ప్రేమిస్తాను. ఈ న్యూ ఇయర్లో మరింత ప్రకాశవంతంగా వెలుగుతూ నాయిస్ కంటే కూడా మీ ధైర్యం ఎక్కువగా ఉండాలని.. అందరికీ హ్యాపీ 2026" అంటూ ఈ ఫోటోలను పోస్ట్ చేసింది అనసూయ..మొత్తానికైతే తన గురించి ఎవరు ఎన్ని రకాలుగా చర్చించినా తన జీవితం తన ఇష్టం అంటూ మరోసారి ఈ ఫోటోలతో కొత్త ఏడాది కొత్త నిర?యాలతో ఎవరికీ భయపడను అంటూ బోల్డ్ గా స్టేట్మెంట్ ఇచ్చి అందరిని ఆశ్చర్యపరిచింది అనసూయ. ప్రస్తుతం కొత్త సంవత్సరం సందర్భరేగా ఈమె షేర్ చేసిన ఈ పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది.









# స్వాతిరెడ్డికి పెద్ద ఛాన్సే ఇది!

బెంగుళూరు బ్యూటీ రెబా మోనికా జాన్ 'స్వాతి రెడ్డి' పాటతో ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. ఒక్క పాటతో కుర్రాళ్లనందర్నీ ఓ రేంజ్ లో ఊపేసింది. డీజే బ్యాండ్ లోనూ స్వాతిరెడ్డి ఓ బ్రాండ్ గా మారిపోయింది. అందం, అభినయం రెబాకు అదనంగా కలిసొచ్చిన అంశాలు. దీంతో రెబా గురించి సెర్చింగ్ కూడా ఇంటర్నెట్ లో పెరిగింది. కానీ ఆ క్రేజ్ తో టాలీవుడ్ లో కొత్త అవకాశాలైతే అందుకోవడంలో వెనుకబడే ఉంది. రెబా టాలీవుడ్ జర్నీ మూడేళ్ల క్రితమే మొదలైంది. 'బూ' అనే చిత్రంతో లాంచ్ అయింది. కానీ ఆ సినిమా వైఫల్యంతో వెలుగులోకి రాలేదు'సామజవరగమన'తో పేరు దక్కించుకుంది. ఆ సినిమా ఇంకా పెద్ద సక్సెస్ అవ్వాలి. కానీ అందరికీ కనెక్ట్ అవ్వలేదు. ఆ తర్వాత 'మ్యాడ్ స్క్వేర్' లో స్పెషల్ సాంగ్, సింగిల్ చిత్రంలో గెస్ట్ అపిరియన్స్ తో మెప్పించింది. ఈ రెండు సిని మాల తర్వాత తెలుగులో అవకాశాలే అందుకోలేదు. తమిళ, మలయాళంలో కూడా సినిమాలు చేసింది. కానీ అవేవి రెబాకు అంతగా గుర్తింపు తీసుకురాలేదు. కానీ కోలీవుడ్ లో మాత్రం దళపతి విజయ్ కథనాయకుడిగా నటిస్తోన్న 'జన నాయగన్' లో మాత్రం ఓ కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో హీరోయిన్ గా పూజాహెగ్గే నటించినా? రెబా కూడా కీలక పాత్ర కావడంతో ఆసక్తికరంగా మారింది.రెబా మోనికాజాన్ కెరీర్ లో బిగ్ ఛాన్స్ ఏదైనా ఉంది? అంటే అది 'జన నాయగన్' చిత్రంగానే చెప్పాలి. భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతున్న చిత్రమిది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు అంతకంతకు పెంచేసాయి. ఓ వైపు తెలుగు సినిమా 'భగవంత్ కేసరి'కి రీమేక్ అనే ప్రచారం జరుగుతోంది. కానీ మేకర్స్ మాత్రం ధ ృవీకరించలేదు. దీంతో ఇదో సస్పెన్స్ గా మారింది. రీమేకా? లేక పొలిటిక్ బ్యాక్ డ్రాప్లో విజయ్ రాజకీయ జీవితాన్ని భవిష్యత్ లో పెట్టుకుని తెరకెక్కిస్తున్నారా? ఇలా చాలా సందేహాలే ఉన్నాయివీటన్నింటికి తెర పడాలంటే రిలీజ్ వరకూ ఆగాల్సిందే. అంత వరకూ మేకర్స్ రివీల్ చేసే అవకాశం లేదు. అందుకు ఛాన్స్ ఉంటే దర్శకుడు హెచ్ . వినోధ్ ఇప్పటికే చెప్పేసేవాడు. ఈ విషయంలో తొలి నుంచి సస్పెన్స్ క్యూరియాసిటీ మెయింటెన్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. నటుడిగా విజయ్ చివరి చిత్రం కావడంతో? ఫ్యాన్స్ భారీ ఎత్తున హడావుడి చేస్తున్నారు. మరి ఈ సినిమా రెబా మోనికా జాన్ కెరీర్ కు ఎంత వరకూ కలిసొస్తుందో చూడాలి.